'బివిసి'లో ఓటర్ అవేర్నెస్ కార్యక్రమం

అవగాహన కల్పిస్తున్నతహశీల్దార్ ప్రసాద్

ప్రజాశక్తి-అమలాపురం (అల్లవరం)

ఓడలరేవు బివిసి ఇంజినీరింగ్ కళాశాల నందు ఓట్లు నమోదుకు సంబంధించి ఓటర్ అవేర్నెస్ కార్యక్రమం (స్వీప్) మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమలాపురం ఆర్‌డిఒ జి.కేశవర్ధన్ రెడ్డి, ట్రైనీ డెప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పి.విష్ణు స్వరూప్, అల్లవరం తహశీల్దార్ ఎన్ఎస్ఎస్.ప్రసాద్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఓటరుగా నమోదుకు కావలసిన అర్హతలు, జతపర్చవలసిన డాక్యుమెంట్లు,ఓటరుగా నమోదు అవసరత గురించి వివరిం చారు. అర్హత ఉండి ఇంకనూ ఓటరుగా నమోదు కాని వారిని దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బివిసి కళాశాల ప్రిన్సిపల్ డా.చంద్రమౌళి, డా.పివి.జనార్ధనరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు వింటూ.. వినతులు స్వీకరిస్తూ..

అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల్లో సాగిన లోకేష్ పాదయాత్ర

ప్రజాశక్తి -అమలాపురం, అమలాపురం రూరల్, ముమ్మిడివరం

సమస్యలు వింటూ, వినతులు స్వీకరిస్తూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యాత్ర మంగళవారం సాగింది. అమలాపురం మండలం పేరూరు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన యాత్ర అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల్లో సాగింది. యాత్రలో సమావేశాలు, వివిధ సామాజిక వర్గాలు, యువతతో ముఖాముఖి వంటి వాటికే ప్రాధాన్యత ఇచ్చారు. మహిళలు, యువత, వృద్ధులను కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. తొలుత పేరూరు క్షత్రియ కళ్యాణ మండపం వద్ద జిల్లా ఆక్వా రైతులతో ఆయన సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆక్వా రంగం కుదేలవ్వడానికి ప్రభుత్వ విధానాలే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే ఆక్వా రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అమలాపురం క్లాక్ టవర్ సెంటర్‌లో బండారులంక చేనేత కార్మికులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. చేనేత వస్త్రాల అమ్మకాలపై 30శాతం రిబేటు ఇవ్వట్లేదన్నారు. ఆరోగ్యబీమా పథకాలను ఎత్తేశారన్నారు. దీనిపై లోకేష్ స్పందించారు. ఆత్మహత్యలు చేసుకున్న నేతన్నల కుటుంబాలను కనీసం పరామర్శించే తీరిక కూడా ముఖ్యమంత్రికి లేకపోయిందని విమర్శించారు. టిడిపి అధికారంలోకొచ్చాక చేనేత వస్త్రాలపై జిఎస్‌టిని రద్దు చేస్తామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తామని తెలిపారు. అలాగే వికలాంగులు పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందించారు. అమలాపురం హైస్కూల్ సెంటర్‌లో శెట్టిబలిజ సామాజిక వర్గీయులు లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. బిసిలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని లోకేష్ వారికి తెలిపారు. అమలాపురం భట్నవిల్లిలో పివి.రావు మాలమహానాడు ప్రతినిధులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. దళితులపై జరుగుతున్న దాడులను, రద్దయిన సంక్షేమ పథకాల వల్ల కలుగుతున్న నష్టాన్ని ఆయనకు వివరించారు. ఎస్‌సి వర్గీకరణకు మద్దతు ఇవ్వరాదని కోరారు. లోకేష్

అభిమానుల మధ్య లోకేష్

మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ దళితులకు దక్కాల్సిన రూ.28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి అన్యాయం చేసిందన్నారు. తాము అధికారంలోకి వస్తే రద్దుచేసిన 27 సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామన్నారు.

యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం

యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని లోకేష్ తెలిపారు. భట్నవిల్లిలో యువతతో ముఖాముఖిలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత పవర్ ఏంటో మొదటి సారి ఓటర్లుగా జగన్‌కి చూపించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం నిరుద్యోగులకు పూర్తిగా అన్యాయం చేసిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రారంభిస్తామన్నారు. యువత రాజకీయాల్లోకి రావాన్నారు. ప్రతి ఏడాదీ పద్ధతి ప్రకారం అన్ని ప్రభుత్వ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. అధికారంలోకి వస్తే కేజీ నుంచి పీజీ వరకూ సిలబస్‌ను ప్రక్షాళన చేస్తామన్నారు. రాష్ట్రాన్ని వైసిపి సర్కారు గంజాయిమయం చేసిందన్నారు. ఏ పంటకీ లేని ధర గంజాయికి ఉందన్నారు. టిడిపి - జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి లేకుండా చేస్తాన్నారు. జగన్ పాలన ముగిసే సరికి ఎపి అప్పు రూ.12 లక్షల కోట్లకు చేరుతుందన్నారు. అమర్ రాజా లాంటి అనేక కంపెనీలను పక్క రాష్ట్రానికి తరిమేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. గ్రూప్- 1, గ్రూప్-2, గ్రూప్-3 పోస్టుల భర్తీ లేనేలేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫిజియథెరపీ పోస్టులు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని తెలిపారు. ఎంపిలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని, రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతుందని విమర్శించారు. యువత గమనించి టిడిపి, జనసేన కూటమికి పట్టం కట్టాలని కోరారు. ఆయన వెంట టిడిపి నాయకులు హరీష్ మాథూర్, అయితాబత్తుల ఆనందరావు, మెట్ల రమణబాబు తదితరులు ఉన్నారు.

బస్సులో బామ్మను పలకరిస్తూ...



పూలేకు నివాళులర్పిస్తూ...

ద్వారపూడి రోడ్డు పూర్తి చేయాలని నిరసన

నల్లరిబ్బన్లతో ఎంఎల్ఎ వేగుళ్ల, టిడిపి నేతల నిరసన

ప్రజాశక్తి-మండపేట

అసంపూర్తిగా ఉన్న మండలంలోని ద్వారపూడి-తాపేశ్వరం రోడ్డు పూర్తి చేయాలని టిడిపి నాయకులతో కలిసి ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు మంగళవారం నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా మండపేట నుండి ద్వారపూడి వెళ్లుటకు ప్రయాణికులు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో అందరికీ తెలుసునన్నారు. గత టిడిపి ప్రభుత్వం హయాంలో నారా చంద్రబాబు ఈ రోడ్డు పాడవకపోయినప్పటికీ ముందుచూపుతో రూ.10 కోట్లు మంజూరు చేస్తే వైసిపి ప్రభుత్వం రాగానే దాన్ని రద్దు చేశారన్నారు. తరువాత కేంద్ర ప్రభుత్వం ద్వారపూడి - యానం రోడ్డుకు సిఆర్ఎఫ్ నిధుల నుంచి రూ.25 కోట్లు మంజూరు చేసిందన్నారు. మూడు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ నేటికి ఈరోడ్డు పూర్తికాలేదన్నారు. రోడ్డు వేయడం పూర్తి అవ్వకుండానే ఒక పక్క వేసిన రోడ్డు పాడైపోతుందన్నారు. రోడ్డు ఎప్పుడు పూర్తిచేస్తారో నియోజకవర్గ ప్రజలకి సమాధానం చెప్పాలని ఎంఎల్ఎ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వాసంశెట్టి శ్రీనివాస్, తెల్లాకుల వేణుగోపాల్, తదితర్లు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

రక్తదానం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రోటరీ అధ్యక్షుడు కవీంద్ర మాట్లాడుతూ సమాజంలో రక్తం కొరతను అధిగమించేందుకు ప్రతి ఏటా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ శిబిరంలో డిగ్రీ కళాశాలకు చెందిన 45 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కాకినాడ నుంచి వచ్చిన రోటరీ బ్లడ్ బ్యాంక్ వైద్య సిబ్బంది రక్తాన్ని సేకరించారు. రక్తదాతలకు అమలాపురం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారు బహుమతులు అందించారు. రక్తదాతలకు సంవత్సర కాలానికి గాను రూ.లక్ష ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు బ్లడ్ బ్యాంక్ వైద్యులు డా.కామరాజు తెలిపారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజు, రోటరీ క్లబ్ సెక్రటరీ లక్ష్మణరావు, సభ్యులు కంచర్ల పూర్ణచంద్రరావు, తణుకు శ్రీనివాసరావు, మహమ్మద్ మోహిద్దీన్, దార్ల పెద్దబాబు, కసుకుర్తి రామకృష్ణ, కృష్ణమోహన్, బోళ్ళ శ్రీను,సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి-మండపేట

ఎయిడ్స్ నియం త్రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎపి ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు వివిధ కళాశాలల విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. మారేడుబాక రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ టికెవి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సదస్సులో స్థానిక ప్రభుత్వాసుపత్రి ఐసిటిసి కౌన్సిలర్ నాగలక్ష్మి తదితరులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

సమావేశంలో మాట్లాడుతున్న రమణారావు

'గుడ్‌సీడ్' సేవలు విస్తృతం

వ్యవస్థాపకులు రమణారావు

ప్రజాశక్తి-అమలాపురం

గుడ్ సీడ్ ఫౌండేషన్ ద్వారా అందించే సేవలు విస్తతం చేయడానికి, భవిష్యత్తులో మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు కషి చేస్తున్నట్లు గుడ్ సీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుంచే రమణా రావు అన్నారు.

అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రమణారావు మాట్లాడారు. గుడ్ సీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక దినోత్సవం రోజున బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే గుడ్ సీడ్ ఫౌండేషన్ ఆఫీస్ నెంబర్ 8977574005 ను ఏర్పాటుచేసి గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని గుడ్ సీడ్ ఫౌండేషన్ ప్రతినిధులను సంప్రదించి వారి ద్వారా ప్రపోజల్స్ తేవాలన్నారు. తదుపరి వచ్చిన ప్రతి అప్లికేషన్ పరిశీలించి అర్హులు అని భావించిన అందరికీ వారు అభ్యర్థించినది అందజేస్తామన్నారు. ఇప్పటివరకు గుడ్ సీడ్ ఫౌండేషన్ ద్వారా కొన్ని రూ.కోట్లతో సహాయక కార్యక్రమాలు చేస్తామన్నారు. నియోజకవర్గంలో వికలాంగులకు ట్రై సైకిల్స్, వితంతువులకు కుట్టు మిషన్లు డిసెంబర్ 15న అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

జ్యోతిరావ్‌పూలే ఆశయసాధనకు పాటుపడాలి

కలెక్టర్‌లో పూలే చిత్రపటం వద్ద జిల్లా జెసి, అధికారుల నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

పేదల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పలువురు అన్నారు. మంగళవారం జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో ఆయన చిత్రపటాలకు విగ్రహాలకు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. **అమలాపురం** నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్య క్రమాలన్నింటికి జ్యోతిరావు పూలే ఆశయాలే ఆదర్శాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ తెలిపారు. జ్యోతిరావుపూలే వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక కలెక్టరేట్ నందు ఆయన చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జెసి మాట్లా డుతూ సామాజిక రుగ్మతలు వెనుకబాటుతనాన్ని రూపుమాపే ఉద్యమానికి నాంది పలికిన పూలే అనంతరం దేశంలో రాజా రామ్మోహన్ రాయ్ వంటి ఎందరో సంస్కర్తలకు మార్గదర్శకులుగా నిలిచారన్నారు. కార్య క్రమంలో గహ నిర్మాణ సంస్థ చీఫ్ ఇంజినీర్ జివి.ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, డిఇఒ కమల కుమారి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి వై.సాంబమూర్తి కలెక్టరేట్ పరిపాలనారికారి కాశీ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **మండపేట** పేదల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. స్థానిక పెద్ద కాలువ వంతెన వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా బిసి సంఘం అధ్యక్షులు పిల్లి శ్రీనివాసు, వైస్ ఛైర్‌పర్సన్ పిల్లి గణేశ్వరరావు, సొసైటీ ఛైర్మన్ పెంకే గంగాధర్, దేవస్థానం ఛైర్మన్ సూరంపూడి సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ద్రాక్షారామలో మైనార్టీ బిసి సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడారు. పూలే దంప తులు విగ్రహాలుకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నూతన పార్లమెంటు ఆవరణ లో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని, రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలోనూ పూలే స్మతి వనం ఏర్పాటు చేయాలని, పూలే జయంతి రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గారోజు సూరిబాబు, ఎర్రంశెట్టి రామరాజు, కొండా రాజు, వై.సుమంత్ కుమార్, కె.గంగాధర్, టి.బాలు, వేమవరపు రాంబాబు, కనితి రాంబాబు, కానీల వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** మండలంలోని పలు గ్రామాల్లో జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ నేటి యువత ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు .కార్యక్రమంలో పలు గ్రామాల నాయకులు, తదితరులు, పాల్గొన్నారు. **అంబాజీపేట** మహిళా విద్యకు మార్గదర్శకులుగా నిలిచి, బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే ను విద్యార్థుల ఆదర్శంగా తీసుకోవాలని హెచ్ఎం సాయిరాం అన్నారు. అంబాజీపేట హైస్కూల్లో పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని సేవలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** నగర పంచాయతీ కార్యాలయం సమావేశపు హాల్లో కమిషనర్ జి.లోవరాజు ఆధ్యర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి జరిగింది. నగరపంచాయతీ ఛైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళలర్పించారు. సమాజంలో కుల పరమైన వివక్షను, అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని ప్రవీణ్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో మేనేజర్ నూకరాజు, టౌన్ మిషన్ కో-ఆర్డినేటర్ రాంజీ, కో-ఆప్షన్ సభ్యురాలు బడుగు శ్రీ వాణి కాశి రామకష్ణ, సత్యనారాయణ మూర్తి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** అప్పనపల్లి లో జ్యోతిరావు పూలే విగ్రహానికి ని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గెద్దం వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ పిచ్చిక శివ నాగ సత్యనారాయణ, కంకిపాటి హిమవంతరావు, చిట్టాల సత్తిబాబు, తులా గోపాలకష్ణ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** విద్యా వికాసాలతో తమ హక్కులను సాధించుకోవచ్చునని సమాజాన్ని చైతన్యపరిచిన గొప్ప సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా స్థానిక కొత్తపేట పాత బస్టాండ్ సెంటర్ లో జ్యోతిరావు పూలే విగ్రహానికి టిడిపి శ్రేణులతో కలిసి ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అలాగే ఆర్ఎస్ బిసి కన్వర్షన్ హాల్ నందు జరిగిన పూలే వర్ధంతి కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ మాజీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, అనంత కుమారి దంపతులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** పూలే ఆశయ సాధన కోసం పాటుపడదామని వైసిపి జిల్లా కార్యదర్శి నిమ్మకాయల హనుమంత శ్రీనివాసరావు (అంబికా శ్రీను) పిలుపునిచ్చారు. పూలే వర్ధంతి సందర్భంగా ఉప్పలగుప్తంలోని పూలే నిలువెత్తు విగ్రహానికి అంబికా శ్రీను,వైసిపి బిసి సెల్,కార్మిక విభాగం మండల అధ్యక్షులు యనమదల పల్లంరాజు, వీరవల్లి చినబాబు,ఎఎంసి డైరెక్టర్ చప్పిడి దుర్గా రావు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ద్రాక్షారామంలో పూలే వర్ధంతి సభ

అప్పనపల్లిలో పూలే విగ్రహం వద్ద ఎంఎల్ఎ చిట్టిబాబు నివాళి

అంబాజీపేట హైస్కూల్లో పూలే వర్ధంతి

పథకాలను ప్రజలకువివరిస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-ఆలమూరు

పేదల సంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తోందని కొత్తపేట ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని చొప్పెల్ల సచివాలయం-1లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య అధ్యక్షతన వైసీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యులు తోరాటి సీతామహాలక్ష్మి రాంబాబు, ఎఎంసి ఛైర్మన్ యనమదల నాగేశ్వరరావు, పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తిరుగుతూ వివరించారు. రాష్ట్రంలో వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకే చేరుస్తున్న ఏకైక సిఎం జగన్ మాత్రమేనన్నారు. ప్రజలు వైసిపి ప్రభుత్వ హయాంలో అధికారులతో సుపరిపాలన కొనసాగాలని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డికి మహిళలు హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర ఏళ్ళుగా ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత ఒక్క వైసిపి ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ దానికి అనుసంధానంగా వాలంటీర్ల వ్యవస్థ ప్రభుత్వ పాలనను ప్రజల చెంతకు చేర్చాయన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివద్ధి కొనసాగుతుందన్నారు.కార్యక్రమంలో వైసిపి నాయకులు కర్రి నాగిరెడ్డి, జాంపోలు మాణిక్యం, వాసన రాజు, దియ్యన పెద్దకాపు, ఉప సర్పంచ్ తోరాటి దుర్గారావు, ఎంపిడిఒ జాన్ లింకన్, పంచాయతీ కార్యదర్శి ఎం.శ్యామ్ సుందర్, సిబ్బంది, వాలంటీర్లు, అంగన్వాడిలు పాల్గొన్నారు.

ద్రాక్షారామం ఎస్ఐగా సురేంద్ర

ప్రజాశక్తి-రామచంద్రపురం

జి.సురేంద్ర, ఎస్ఐ

ద్రాక్షా రామం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా జి.సురేంద్ర నియమి తుల య్యారు. అంతకుముందు మలికి పురం పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన ఆయన బది లీపై ద్రాక్షా రామం వచ్చారు. అంతకుముందు ఇక్కడ పనిచేసిన ఎస్ఐ వినోద్ మెడికల్ లీవ్‌లో వెళ్లిపోవడంతో సురేంద్రను ఇక్కడ నియ మించారు. విధుల్లో చేరిన ఎస్ఐను సిబ్బంది అభినందించారు

ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి-మండపేట

ప్రతి ఇంటికీ తాగునీరు అందించడం లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. ఏడిద గ్రామంలో గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన వైసిపి రాష్ట్ర నాయకులు కర్రి పాపారాయుడు, ఎంపిపి ఉండమట్ల వాసుతో కలిసి మంగళవారం స్థానిక సావరం రోడ్డులోని తోట త్రిమూర్తులు కాలనీలో 15 ఆర్థిక సంఘం నిధులు రూ.6 లక్షలతో రోడ్డు, డ్రైన్ల నిర్మాణంతో పాటు దేవుడు కాలనీలో జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా రూ.229.10 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణంతోపాటు ఆరు కిలోమీటర్ల పరిధిలో ప్రతి ఇంటికి అంతేకాకుండా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక ఉన్న దోబీ ఘాట్‌కు రూ.5లక్షలతో పెన్షన్ కు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తోట, తదితరులు మాట్లాడుతూ మూడు పర్యాయయాల నుంచి పనిచేస్తూన్న ప్రజాప్రతినిధి కాలనీ అభివృద్ధిని పట్టించుకోకుండా ప్రతి ఎన్నికలకు ఓటు కోసం నోటు పెంచుకుంటూ వెళ్లారన్నారు. దేవుడు కాలనీకి తాగునీరు అందించడంతో పాటు కాలనీ సమస్యల పరిష్కారానికి కషి చేస్తామన్నారు. కరోనా సమయంలో వాలంటీర్ వ్యవస్థతో సిఎం జగన్ ప్రజలకు సేవలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు, వైసిపి అధ్యక్షులు పలివెల సుధాకర్, వార్డ్ మెంబర్లు చిలుకూరి బుజ్జి, వాసురెడ్డి అర్జున్, వల్లూరి రామకష్ణ కురుపూడి రాంబాబు, మండల అభివద్ధి అధికారి ఇదం రాజు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఎజి.రామారావు, భాగ్యరాజు, పంచాయితీ కార్యదర్శి యూ. వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో ఎంఎల్‌సి తోట తదితరులు

శెట్టిబలిజ భవనానికి నిధులు ఇవ్వాలని వినతి

పేరూరులో లోకేష్‌తో మాట్లాడుతున్న శెట్టిబలిజ నాయకులు

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు తాలూకా శెట్టిబలిజ సంక్షేమ సంఘం నూతన భవన నిర్మాణానికి నిధులు ఇవ్వాలని తాలూకా శెట్టిబలిజ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు అనుచూరి రామపురుషోత్తం మంగళవారం యువగళం యాత్ర లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రాగానే రాజోలు తాలూకా శెట్టిబలిజ సంక్షేమ సంఘం నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. 40 ఏళ్ల కిందట నిర్మించిన పాత భవనం పూర్తిగా శిథిలమైందని, దాని స్థానే నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని కోరాగా లోకేష్ స్పందించడం పై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్ ఈ భవన నిర్మాణ ఆవశ్యకతను లోకేష్ కు వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారు.

కాపులను బీసీల్లో చేర్చాలని..

అయినవిల్లి లోకేష్‌కు యువగళం పాదయాత్రలో కాపునాడు వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బిరెడ్డి సురేష్ అమలాపురం మహిపాల వీధిలో కలిసి వినతి పత్రం సమర్పించారు. టిడిపి ఆవిర్భావం నుంచి జరిగిన అన్ని ఎన్నికల్లోనూ కాపు, ఉప కులాల సామాజిక వర్గీయులు ఆ పార్టీకి వెన్నుముకగా నిలిచి అధికారంలోకి రావడానికి కృషి చేశారని,ఈ మద్దతు కొనసాగడానికి తక్షణమే మమ్మల్ని బీసీలుగా గుర్తించి రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-అయినవిల్లి

అయినవిల్లి గ్రామంలో 400/132 కిలోవాట్ల విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి సిఎం జగన్ శంకుస్థాపన చేశారు. సిఎం తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో అయినవిల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిఎం కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రి పినిపే విశ్వరూప్, స్థానిక ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్, కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ నిర్మాణం ద్వారా వివిధ రకాల విద్యుత్ సమస్యలు పరిష్కరించబడతాయి. రైతులకు, పారిశ్రామిక, వాణిజ్య, గృహ అవసరాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా జరుగుతుంది. నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ఈ సబ్ స్టేషన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ సబ్‌స్టేషన్ వల్ల మండలం లోని గ్రామీణ ప్రాంతాల అభివద్ధికి దోహదం చేయడమే కాకుండా, లో వోల్టేజీ సమస్య పరిష్కరించబడుతుంది. భవిష్యత్తులో రాబోయే పరిశ్రమలకు కూడా ఇది ఉపకరిస్తుంది అని తెలిపారు.

విద్యుత్‌ఉపకేంద్రం శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి మంత్రి పినిపే విశ్వరూప్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

అర్హులందరకీ సంక్షేమ పథకాలు వైసిపి ప్రభుత్వం అందజేస్తోందని ఎంపిపి అంబటి భవాని అన్నారు. మండలంలోని కందులపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇక్కడ గ్రామ సచివాలయం లో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి భవాని పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో నాయకులు పార్టీ సిద్ధాంతాలను, గ్రామస్తులు పొందిన లబ్ధిని వివరిస్తూ పల్లెనిద్ర కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ అందిస్తున్న ప్రజా ప్రయోజన కార్యక్రమాలన్ని తెలియజేసి పార్టీ పటిష్టతకు కషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు, గ్రామ సర్పంచ్ పెంకె కష్ణవేణి, గ్రామ సచివాలయం కన్వీనర్లు , సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు గృహ సారుదులు పాల్గొన్నారు.

గుండెపూడి సచివాలయం వద్ద మాట్లాడుతున్న ఎంపిపి శేషాగిరిరావు

అర్హులకే నేరుగా..

అమలాపురం(అల్లవరం) సిఎం జగన్ ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు నేరుగా ప్రజలకే అందిస్తున్నారని ఎంపిపి యిళ్ల శేషాగిరిరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు కోనుకు గౌతమి, మండల వైసిపి అధ్యక్షులు కొనుకు బాపూజి అన్నారు. అల్లవరం మండలం గుండెపూడి గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ గుంటూరి కష్ణం రాజు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి యిళ్ల శేషాగిరిరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు కోనుకు గౌతమి మండల వైసిపి అధ్యక్షులు కొనుకు బాపూజి, వైస్ ఎంపిపి వడ్డి గంగ, ఇఒపిఆర్‌డి ఎన్‌వివి. సత్యనారాయణమూర్తి, పంచాయతీ కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, పార్టీ నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరణ

మండపేట స్థానిక 8వ సచివాలయం ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, వార్డు కౌన్సిలర్లు గ్రంధి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధులుగా జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షులు వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి, వైసిపి టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సచివాలయంలో 15,20 వార్డుల ప్రజలకు నాలుగున్నర సంవత్సరంలో వివిధ పథకాలు ద్వారా రూ.32.22కోట్లతో చేకూరిన లబ్ధిని చూపే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. 15, 20వ వార్డుల్లో వైసిపి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ ఇంటింటికీ ప్రజా అభిప్రాయ సేకరణ చేయాలని అన్ని స్థానాలు కైవసం చేసుకోవడానికి మన నియోజకవర్గం నుంచి పూర్తి స్థాయి మద్దతుతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మలసాని సీతామహాలక్ష్మీ అప్పన్న, ఎఎంసి డైరెక్టర్ షేక్ మస్తాన్, సొసైటీ ఛైర్మన్ పెంకే గంగాధర్, వైసిపి నాయకులు ఎర్రగుంట అయ్యప్ప, శెట్టి నాగేశ్వరరావు, మున్సిపల్ మేనేజర్ టి.కనక రాజు, సచివాలయ సెక్రెటరీలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

కందులపాలెంలో వైసిపి జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపిపి భవాని



డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న మండపేట చైర్‌పర్సన్ రాణి తదితరులు

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో నిందితులకు జైలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలోని చింతపల్లి సూరన్న నగర్‌కి చెందిన అయినవిల్లి ప్రసాద్ ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డ కేసులో నిందితులకు ఏడాది జైలు శిక్ష విధించినట్లు రామచంద్రపురం ఎస్ఐ సురేష్ బాబు మంగళవారం తెలిపారు. అయినవిల్లి ప్రసాద్ పనిపై తణుకు వెళ్లగా, ఇంటిలో సుమారు 20 గ్రాముల బంగారం, రూ.30 వేలు నగదు చోరీ అయ్యింది. దీనిపై రామచంద్రపురం టౌన్ ఎస్ఐ డి.సురేష్ బాబు కేసు నమోదు చేశారు. డిఎస్‌పి టిఆర్‌కె.ప్రసాద్ పర్యవేక్షణలో, సిఐ వి.దుర్గారావు ఆధ్వర్యంలో దర్యాప్తు చేశారు. రాజానగరం మండల పరిధిలోని రాధేయపాలెం గ్రామానికి చెందిన రెడ్డి సురేష్, నంద్యాల గోవింద రాజు ను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి దొంగలించిన సొత్తును రికవరీ చేసి కోర్టులో హాజరు పరిచారు. నేరం రుజువు కావడంతో మెజిస్ట్రేట్ నాగేశ్వర్ నాయక్ నిందితులకు ఒక సంవత్సరం జైలు శిక్ష విధించారు. రామచంద్రపురం ఎస్ఐ డి.సురేష్ బాబు, కోర్టు కానిస్టేబుల్ వెంకట్రాజులను ఎస్‌పి ఎస్.శ్రీధర్ అభినందించారు.

కూలి అడిగిన కూలీలపై దాడి

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని ఆదివారం పేటకు చెందిన దళిత కూలీలు నెలరోజులుగా లైటింగ్ పనులుచేస్తున్నారు. యజమానిని కూలి అడిగితే తమపై దాడి చేసి, బెదిరించారని, కులం పేరుతోనే దూషించారని వారు ద్రాక్షారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇవి.. మలక జగ్గారావు, సాదే రాము, మోర్త శ్రీను, సాదే సత్తిబాబులు కె.గంగవరం గ్రామానికి చెందిన వాసంశెట్టి నాగరాజు వద్ద లైటింగ్ పనులు చేస్తున్నారు. నెలరోజులు కూలి చెల్లించకపోవడంతో, కూలి అడగ్గా యజమాని నాగరాజు తమపై దాడిచేశాడని బాధితులు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పనిలో గాయపడి కాలు విరిగిన జగ్గారావు వైద్యం కూడా చేయించకుండా వదిలేశారని అతనిపై చర్యలు తీసుకుని తమకు కూలి ఇప్పించాలని ద్రాక్షారామం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

కూల్‌డ్రింక్ అనుకుని పొరపాటున పురుగులు మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందాడు. పోలీసులు వివరాలు ప్రకారం మండలంలోని ర్యాలీ గ్రామానికి చెందిన తోరాటి భాను శ్రీను (28) జెసిబి ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు ఈనెల 27న వాడపల్లి లంకలో జెసిబితో పనిచేస్తున్న సమయంలో తన వద్ద ఉన్న కూల్ డ్రింక్ అనుకుని పక్కనే ఉన్న పురుగుల మందు తాగాడు. దీంతో విషయం తెలుసుకున్న స్థానికులు యువకుడిని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించారు. మంగళవారం అతని పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీనిపై మృతుని తల్లి వీర వేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు

25 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు ఏలేశ్వరం మండలాల్లోని పలు గ్రామాల్లో ఎస్ఇబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు ఎస్ఇబి సిఐ పి.అశోక్ మాట్లాడుతూ పెదశంకర్లపూడి గ్రామ సమీపంలో సార తయారీకి నిలువ ఉంచిన 400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో 5 లీటర్ల సారా సాధన చేసుకుని మహిళపై కేసు నమోదు చేశామని చెప్పారు. ఈ దాడుల్లో ఎస్ఇబి ఎస్ఐ బి.శ్రీనివాసరావు, సిబ్బంది కృష్ణార్జున, వెంకన్న దొర, రాంబాబు, వెంకటేశ్వరరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

తమ్ముడి చేతిలో అన్న హత్య

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆస్తి తగాదాల నేపథ్యంలో మంగళవారం తమ్ముడిని గుణపంతో హత్య చేసిన సంఘటన గుడివాడ గ్రామంలో చోటుచేసుకుంది. మండలంలోని గుడివాడ గ్రామానికి చెందిన నల్లంశెట్టి త్రిమూర్తులు, ఉదయ భాస్కర్‌లు అన్నదమ్ములు. వీరి మధ్య ఆస్తి పంపకానికి సంబంధించి 3 నెలలుగా వివాదం జరుగుతుంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఇంటి వద్ద అన్నదమ్ముల మధ్య వివాదం చెలరేగి ఘర్షణకు దారి తీసింది. ఈ ఘర్షణలో అన్న త్రిమూర్తులు గుణపంతో ఉదయ్ భాస్కర్(55)పై దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా ప్రాంతానికి పెద్దాపురం సిఐ రవికుమార్, ఎస్ఐ వి.సురేష్ చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరణించిన ఉదయ భాస్కర్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవికుమార్ తెలిపారు.

బైక్ దొంగతనాలకు పాల్పడిన వ్యక్తితో పాటు పోలీసులు

బైకులు చోరీ చేస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - బిక్కవోలు

బైకులు చోరీ చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆర్‌ఎస్ పేట బ్రిడ్జి వద్ద ఎస్ఐ బుజ్జిబాబు తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో పోలీసులను చూసి కాకినాడ జిల్లా కరప మండలం అరట్ల కట్ల గ్రామం ఇబిసి కాలనీకి చెందిన యేశెట్టి వెంకటరమణ బైక్‌పై పారిపోతుండగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. విచారించగా చోరీలు చేస్తున్నట్టు గుర్తించారు. అతని నుంచి 9 బైకులు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ చోరీలో ఇద్దరు బాలురు కూడా ఉన్నట్లు గుర్తించామని ఎస్ఐ తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 17 రకాల సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ పెదగాడవిల్లి పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ హెల్త్ కార్డులను ఎంపిడిఒ కెవి.ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారి ఎల్.నాగార్జున ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్, వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి, గుద్దటి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి వి.నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ ప్రసాద్

గృహ నిర్మాణ బిల్లుల కోసం లోకేష్‌కు వినతి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

2014-19 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వం మంజూరు చేసిన ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు వైసిపి ప్రభుత్వం చెల్లించడం లేదంటూ చల్లపల్లికి చెందిన పలువురు టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ కు వినతి పత్రం అందజేశారు. యువగళం పాదయాత్రలో మంగళవారం చల్లపల్లి కి చెందిన జంగా శ్రీనివాసరావు జనిపల్లి నాగరాజు, రొక్కాల సందీప్ తదితరులు లోకేష్ ను పేరూరులో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలిచేసుకుని జీవించే పేదవార్గాలు అప్పట్లో గృహ నిర్మాణం పథకం ద్వారా పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టుకున్నారని అన్నారు. అయితే లబ్ధిదారులకు కొంతమేర అప్పటి టిడిపి ప్రభుత్వం చెల్లించిదని అన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం గత టిడిపి ప్రభుత్వం లో చేపట్టిన గృహ నిర్మాణ లబ్ధిదారులకు చెల్లించవలసిన బిల్లులు చెల్లించకపోవడంతో పేద లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. లబ్ధిదారులు అప్పులు చేసి మొదలుపెట్టిన ఇల్లు పూర్తికాకుండా అప్పులకు వడ్డీలు పెరిగిపోయాయని అన్నారు. దీంతో ఉన్న ఇల్లులు తీసేసి పూరి పాకల్లో నివసించాల్సిన దుర్భర పరిస్థితులు తలెత్తాయని లోకేష్ కు మొరపెట్టుకున్నారు. టిడిపి ప్రభుత్వం రాగానే బకాయి బిల్లులు విడుదల చేసి తమను రుణ విముక్తులను చేయాలని విజ్ఞప్తిచేశారు.

ప్రొటోకాల్ ఉల్లంఘనపై ఆగ్రహం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం ఇందుపల్లిలో ప్రొటోకాల్ ఉల్లంఘన పై ఆ గ్రామ ప్రజాప్రతినిధులు, నాయుకులు మండిపడ్డారు. మంగళవారం మంత్రి విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగానే ఎస్‌సి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శ్రీకాంత్ శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన జరిగే ప్రాంతంలో ఉన్న వార్డు సభ్యునికిగాని, ఉప సర్పంచ్‌కి గాని, సర్పంచ్ కి గాని కనీసం సమాచారం లేకపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాంత్ ఏ హోదాలో అభివద్ధి పనులకు శంకుస్థాపన చేశారని గ్రామ ప్రజలు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యకలాపాలలో ప్రజా ప్రతినిధుల తనయులు గాని కుటుంబ సభ్యులు గాని పాల్గొనకూడదని శ్రీకాంత్ కు తెలియదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారోనని ప్రజలు వేచిచూస్తున్నారు.

శంకుస్థాపన చేస్తున్న పినిపే శ్రీకాంత్

హాస్టల్ విద్యార్థినిలతో మాట్లాడుతున్న జెడ్‌పిటిసి సంపదరావు

పట్టుదలతో చదవాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

విద్యార్థినులు పట్టుదలతో చదవి ఉన్నతులుగాఎదగాలని జెడ్‌పిటిసి సభ్యుడు గెద్దం సంపదరావు అన్నారు. గొల్లవిల్లి సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని మంగళవారం సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ తో కలిసి సందర్శించారు. వసతి గృహంలో మౌలిక సదుపాయాలను పరిశీలించిన విద్యార్థినులతో మాట్లాడారు. చదువుతున్న తీరు అందిస్తున్న ఆహారం వసతులు తదితర వాటిపై తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాగునీటి విషయమై ఇబ్బందులను పరిష్కరించేందుకు కషి చేస్తానన్నారు. విద్యార్థినులపై ప్రత్యేక దష్టి సారించి వారిని ఉత్తములుగా తీర్చిదిద్దాలని వార్డెన్ రోజా పుష్పకు సూచించారు.ఆయన వెంట వైసిపి నాయకుడు జొన్నాడ చిన్ని,పంచాయతీ కార్యదర్శి పరమట సాయిబాబు ఉన్నారు.

గ్రామావృద్ధికి నిధులు కేటాయించని 'గెయిల్'

సర్పంచ్ విజయలక్ష్మి

ప్రజాశక్తి-అమలాపురం(అల్లవరం)

దేవరలంకలో గెయిల్ ఇండియా సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తూ బోడసకురు గ్రామంలో సిఎస్ ఆర్ నిధులు కేటాయించి కనీస మౌలిక వసతులు కల్పించడం లేదని మంగళవారం గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆరోపించారు. అనేకసార్లు గెయిల్ ఇండియా సంస్థ అధికారులకు విజ్ఞాపన పత్రాలు ఇచ్చినప్పటికీ ఏ విధమైనటువంటి గ్రామంలో అభివద్ధి చేయలేదన్నారు. సమావేశాలు పెట్టి గెయిల్ ఇండియా సంస్థ ఆర్భాట ప్రచారాలు చేసుకోవడం తప్ప గ్రామంలో అభివద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని , ఇప్పటికైనా గెయిల్ ఇండియా సంస్థ సి ఎస్ ఆర్ నిధుల కేటాయించి గ్రామ అభివద్ధి తోర్పాటు అందించాలని సర్పంచ్ కోరారు.

అందర్నీ ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

కుల,మత రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. మండల కేంద్రమైన కపిలేశ్వరపురం లో మంగళవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు .ఈ సందర్భంగా తోట పథ్వీరాజ్, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు గొల్లపల్లి సోనియా, శీలం భాస్కరరావు, పార్టీ అధ్యక్ష ,కార్యదర్శులు, కట్ట మురళీకృష్ణ, పీతల బంగారం, అంగాని నూకరాజు, నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో వైసిపికి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో మండల సాగు సలహా మండలి సభ్యుడు మేడిశెట్టి దుర్గారావు, చింతా పెద్దకాపు, అధ్యక్షురాలు అరధాని శ్రీదేవి, పెంటపాటి వెంకన్నబాబు, పిప్పర సంపతరావు, ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడ్డి మండల జెఇ డివి.రాఘవులు, నీటి పారుదల శాఖ ఎఇఒ భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రాల పరంజ్యోతి వర్ధంతి సభలో మాట్లాడుతున్న సత్తిబాబు

ఆదర్శ విప్లవ కారుడు గుర్రాల పరంజ్యోతి

ప్రజాశక్తి - ఆలమూరు

ఆదర్శ విప్లవ కారుడు గుర్రాల పరంజ్యోతని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు జె.సత్తిబాబు అన్నారు. బడుగువానిలంకలో గుర్రాల పరంజ్యోతి 18వ వర్ధంతి సభ మంగళవారం నిర్వహించారు. సత్తిబాబు అధ్యక్షతన జరిగిన సభలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.దుర్గాప్రసాద్, భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులుజె.వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ పరంజ్యోతి బడుగు వాని లంకకు చెందిన పేదలను చైతన్యపరిచి సుమారు 40 ఎకరాల లంక భూములను పేదలకు పంపిణీ చేశారన్నారు. ఆలమూరులో ఇళ్ల స్థలాల కోసం పోరాటం సాగించారన్నారు. పరంజ్యోతి ఆశయ సాధనకు కషి చేయడమే నిజమైన నివాళులు అవుతాయన్నారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు గెద్దాడ సూరిబాబు, మల్లవరపు రాజు, రంప జాను, తులూరి ప్రేమానందం, బడుగు సుధాకర్, రేలంగి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ద్వారపూడిలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-మండపేట

టిడిపితోనే రాష్ట్ర అభివద్ధి విధాల సాకారమవుతుందని ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. ద్వారపూడి గ్రామంలో 5వ రోజు 'బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమంలో జనసేన, టిడిపి శ్రేణులతో కలసి ఆయన ఇంటింటికీ పర్యటించారు. జెడ్.మేడపాడు-ద్వారపూడి రోడ్డు నిర్మాణం చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నామని తదితర ఇబ్బందులను ఆయన దష్టికి తీసుకువచ్చారు. టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వం వచ్చిన వెంటనే రోడ్డును పూర్తి చేయించే భాధ్యత తీసుకుంటానని ఎంఎల్‌ఎ అన్నారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

జ్యోతిరావు పూలే వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్‌ఎఒ మునిస్వామిలు సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐ కళాశాల సమీపంలో ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిఐ షణ్ముగం, ఎస్ఐ వీరభద్రస్వామి, కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణ సుధాకర్, కెఎల్‌వి ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచితంగా కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఎంఎల్‌ఎ కార్యాలయంలో లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ హైదరాబాద్ వారి అనుబంధ సంస్థ రాజేశ్వరి రామకృష్ణ లయన్స్ వైద్యశాల సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రెండో విడతగా మంగళవారం 256 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించిన్నట్లు లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ అధ్యక్షులు పులవర్తి శ్రీను తెలిపారు. దానిలో 20 మందిని శాస్త్ర చికిత్స కొరకు జగ్గంపేట ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సహకారంతో త్వరలో 94 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర

ప్రజాశక్తి - యానాం

కేంద్ర ప్రభు త్వ సంక్షేమ పథకా లను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రను మంగళవారం ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రారంభించారు. యానాం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఆర్‌ఎఒ మునిస్వామి ఆధ్వర్యంలో జరుగుతోంది. స్థానిక కనకాల పేట, బీమ్ నగర్, న్యూ బస్టాండ్ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

అక్రమ కేసుల చంద్రబాబును ఏమీ చేయలేవు

ప్రజాశక్తి-మామిడికుదురు

చంద్రబాబును అక్రమ కేసుల్లో నిర్బంధించాలన్న ప్రభుత్వ ప్రయత్నం బెడిసి కొట్టిందని టిడిపి నాయకులు జాలెం సుబ్బారావు పేర్కొన్నారు. నగరంలో మంగళవారం టిడిపి. గ్రామ శాఖ అద్వర్యములో కృతజ్ఞతా సమావేసం జరిగింది. యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌కు నగరం సమస్యలు విన్న వించామన్నారు. పి.గన్నవరం టిడిపి అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని లోకేష్ ను కోరానని, ఆయన సానుకూలంగా స్పం దించారన్నారు. పాదయాత్ర ను విజయవంతంచేసిన టిడి పి, జనసేన శ్రేణులకు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పెంచ్ జాలెం రమణకుమారి, తాటికాయల ఉదయ భాస్కర్, జాలెం రాంబాబు, ముఖరమ్ హుసేన్, అలీబేగ్, ఎమ్. పార్వతి, ఎమ్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

తూ॥గో॥జిల్లా, డో.నెం. 2-71/1, దారవరం, చాగల్లు మండలం, కర్రి సీత, భర్త: నాగేశ్వరరావు అను నా యొక్క పాస్‌పోర్టు నెం. ఎస్3912787 ది. 16-11-2023న నా స్వగ్రామము అయిన దారవరం జిరాక్స్ సెంటర్‌కి వెళ్ళుచుండగా దారి మార్గములో నా యొక్క పాస్‌పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

కర్రి సీత, భర్త: నాగేశ్వరరావు
సెల్: 8374484752

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి - కం - మోటారు యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్, పశ్చిమగోదావరి జిల్లా
M.V.O.P. No. 46/2022

Between:
1. శ్రీమతి సంకు కాశీఅన్నపూర్ణ -పిటీషనరు
మరియు
1. శ్రీ మిద్దే మహేష్
2. శ్రీ తుమ్మలూరి వెంకట సుబ్బయ్య (డైడ్)
3. శ్రీమతి తుమ్మలూరి రంగమ్మ & వగైరా
(2వ రెస్పాండెంటు మరణించినందున 3 టు 6 రెస్పాండెంట్లు వారసులుగా ఈ వాజ్యములో చేర్చబడియున్నారు)
-రెస్పాండెంట్లు

టు:
1, 3, 4, 5 & 6 రెస్పాండెంట్లు:
1. మిద్దే మహేష్, తండ్రి: దేవ కరుణమ్మ, నివాసం: హైదరాబాద్, తెలంగాణా.
3. తుమ్ములూరి రంగమ్మ, భర్త: లేటు వెంకట సుబ్బయ్య
4. తుమ్ములూరి సురేంద్ర, తండ్రి: వెంకట సుబ్బయ్య
5. తుమ్ములూరి నాగలక్ష్మి, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య
6. తుమ్ములూరి వెంకట సుబ్బమ్మ అనే బుజ్జి, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య, నివాసం: డోర్ నెం. 28-1610-డి-5, గూడ్స్ షెడ్డు, నంద్యాల, కర్నూలు, ఎ.పి. - 518501.

పై నెంబరు పిటీషన్‌లో 1, 3, 4, 5 మరియు 6 రెస్పాండెంట్లు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున నోటీసులు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా అమలుపరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున, **ది. 01-12-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 01-12-2023

యస్.నాగ మునీంద్ర
వై.ప్రకాశరావు
స్థలం: కొవ్వూరు అడ్వకేట్స్, కొవ్వూరు
తేది: 28-11-2023 సెల్: 9949924048

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి - కం - మోటారు యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్, పశ్చిమగోదావరి జిల్లా
M.V.O.P. No. 47/2022

Between:
1. శ్రీమతి సిద్ధన సారూపారాణి -పిటీషనరు
మరియు
1. శ్రీ మిద్దే మహేష్
2. శ్రీ తుమ్మలూరి వెంకట సుబ్బయ్య (డైడ్)
3. శ్రీమతి తుమ్మలూరి రంగమ్మ & వగైరా
(2వ రెస్పాండెంటు మరణించినందున 3 టు 6 రెస్పాండెంట్లు వారసులుగా ఈ వాజ్యములో చేర్చబడియున్నారు)
-రెస్పాండెంట్లు

టు:
1, 3, 4, 5 & 6 రెస్పాండెంట్లు:
1. మిద్దే మహేష్, తండ్రి: దేవ కరుణమ్మ, నివాసం: హైదరాబాద్, తెలంగాణా.
3. తుమ్ములూరి రంగమ్మ, భర్త: లేటు వెంకట సుబ్బయ్య
4. తుమ్ములూరి సురేంద్ర, తండ్రి: వెంకట సుబ్బయ్య
5. తుమ్ములూరి నాగలక్ష్మి, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య
6. తుమ్ములూరి వెంకట సుబ్బమ్మ అనే బుజ్జి, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య, నివాసం: డోర్ నెం. 28-1610-డి-5, గూడ్స్ షెడ్డు, నంద్యాల, కర్నూలు, ఎ.పి. - 518501.

పై నెంబరు పిటీషన్‌లో 1, 3, 4, 5 మరియు 6 రెస్పాండెంట్లు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున నోటీసులు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా అమలుపరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున, **ది. 01-12-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 01-12-2023

యస్.నాగ మునీంద్ర
వై.ప్రకాశరావు
స్థలం: కొవ్వూరు అడ్వకేట్స్, కొవ్వూరు
తేది: 28-11-2023 సెల్: 9949924048

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి - కం - మోటారు యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్, పశ్చిమగోదావరి జిల్లా
M.V.O.P. No. 48/2022

Between:
1. శ్రీమతి తోట లక్ష్మీప్రసన్న -పిటీషనరు
మరియు
1. శ్రీ మిద్దే మహేష్
2. శ్రీ తుమ్మలూరి వెంకట సుబ్బయ్య (డైడ్)
3. శ్రీమతి తుమ్మలూరి రంగమ్మ & వగైరా
(2వ రెస్పాండెంటు మరణించినందున 3 టు 6 రెస్పాండెంట్లు వారసులుగా ఈ వాజ్యములో చేర్చబడియున్నారు)
-రెస్పాండెంట్లు

టు:
1, 3, 4, 5 & 6 రెస్పాండెంట్లు:
1. మిద్దే మహేష్, తండ్రి: దేవ కరుణమ్మ, నివాసం: హైదరాబాద్, తెలంగాణా.
3. తుమ్ములూరి రంగమ్మ, భర్త: లేటు వెంకట సుబ్బయ్య
4. తుమ్ములూరి సురేంద్ర, తండ్రి: వెంకట సుబ్బయ్య
5. తుమ్ములూరి నాగలక్ష్మి, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య
6. తుమ్ములూరి వెంకట సుబ్బమ్మ అనే బుజ్జి, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య, నివాసం: డోర్ నెం. 28-1610-డి-5, గూడ్స్ షెడ్డు, నంద్యాల, కర్నూలు, ఎ.పి. - 518501.

పై నెంబరు పిటీషన్‌లో 1, 3, 4, 5 మరియు 6 రెస్పాండెంట్లు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున నోటీసులు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా అమలుపరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున, **ది. 01-12-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 01-12-2023

యస్.నాగ మునీంద్ర
వై.ప్రకాశరావు
స్థలం: కొవ్వూరు అడ్వకేట్స్, కొవ్వూరు
తేది: 28-11-2023 సెల్: 9949924048